MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 66 | గురువారం 14 మే 2026 | పేజీలు : 4 | వెల : 3/-


# ఆర్డీటీ సేవలు భేష్
# జీవితకాలం అండగా ఉంటా



**మంచోఫెర్రర్ సేవలు అమోఘం**

**బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిని పరిశీలించిన మంత్రి నారా లోకేష్**

**రాష్ట్రవ్యాప్తంగా సేవలు అందించండి**

**ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్**

**(అంకుశం, ప్రతినిధిఅనంతపురం, మే 14):**

అనంతపురం, కర్నూలు ఉమ్మడి జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో 55 ఏళ్లకు పైగా ఆర్డీటీ సేవలు అమోఘం అని జీవితకాలం ఆర్డిటికీ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం తాను వ్యక్తిగతంగా ఎప్పుడూ సహకారం అందిస్తామనిమానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్ ను మంత్రి నారా లోకేష్ గురువారం సందర్శించారు - మిగతా2లో








VicenteFerrer
Rural Development Trust







## ఏపీ పర్యాటక శాఖకు అంతర్జాతీయంగా గుర్తింపు

**-- 'బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్'గా ఎంపిక**

**-- వచ్చే నెల 4న కేరళలో అవార్డు అందుకోనున్న మంత్రి కందుల దుర్గేష్**

**(అంకుశం, అమరావతి, మే 14):**



ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. ఈ మేరకు బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్‌గా ఎంపికైంది. ప్రతిష్ఠాత్మక 'మెట్రో ఎక్స్‌పెడిషన్ జీటీఎం టూరిజం అవార్డును అందుకునేందుకు వచ్చే నెల 4న కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరు కావాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని మంత్రి దుర్గేష్ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడంతో 22 నెలల కాలంలో పర్యాటక రంగంలో మంత్రి కందుల దుర్గేష్ దార్శనికతకు దక్కిన గుర్తింపు దక్కిందని వారు అభినందించారు. కూటమి సర్కార్ సంకల్పం.. పర్యాటక రంగానికి నూతన జవజీవాలు!..డిజిటల్ విప్లవం మరియు అంతర్జాతీయ స్థాయి బ్రాండింగ్‌తో నేడు ఇంటింటికీ చేరువైన ఏపీ పర్యాటకం అని పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు వాహన శ్రేణి కుదింపు

**-- 4 వాహనాలు మాత్రమే వినియోగం**

**-- ప్రధాని మోదీ పిలుపుతో నిర్ణయం**

**(అంకుశం, అమరావతి, మే 14):**

ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వాహన శ్రేణిని కుదించుకున్నారు. మొత్తం 12 వాహనాల కాన్వాయ్‌ను 4 వాహనాలకు తగ్గించుకున్నారు. గురువారం నుంచే ఈ వాహన శ్రేణి కుదింపును అమల్లోకి తీసుకురావాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఈ మేరకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశానికి కేవలం నాలుగు వాహనాల కాన్వాయ్‌తోనే సీఎం చేరుకున్నారు. ఇక నుంచి ఈ నాలుగు వాహన కాన్వాయ్ శ్రేణితోనే ప్రయాణించాలని సీఎం నిర్ణయించారు. అటు మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ మేరకు వాహన శ్రేణిని తగ్గించుకుని ఇంధనాన్ని ఆదా చేయాలని సీఎం సూచించారు.



# రాయలసీమ ఇకపై
# రక్షణ సీమ


- **రూ.15,803 వేల కోట్ల ప్రాజెక్టుకు పుట్టపర్తిలో శంకుస్థాపన**
- **డిఫెన్స్, డ్రోన్ రంగాల్లో మరో 12 ప్రాజెక్టులకూ భూమి పూజ**
- **శుక్రవారం రక్షణ మంత్రితో భూమి పూజ చేయనున్న సీఎం చంద్రబాబు**

**భారీగా డిఫెన్స్ ప్రాజెక్టులు**

**(అంకుశం, అమరావతి, మే 14):**

రాయల సీమ ఇకపై రక్షణ సీమగా మారనుంది. ఇరిగేషన్, హార్టీకల్చర్, స్పేస్, డ్రోన్, సోలార్, విండ్ ఎనర్జీ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న రాయలసీమ డెవలప్మెంట్ జర్నీలో మరో కీలక రంగం జత కానుంది. ఇకపై రాయలసీమ దేశ రక్షణ రంగంలోనూ తన ముద్రను వేయబోతోంది. ప్రత్యేకత‌ను చాటుకోనుంది. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లాలో దేశం గర్వించే అత్యంత ప్రతిష్టాత్మకమైన - మిగతా2లో







కిరణ్ మోర్ ఆధ్వర్యంలో

# వికెట్ కీపింగ్‌లో
# ప్రత్యేక-శిక్షణ శిబిరం.

**ఆంధ్రావ్యాప్తంగా 13 యువ క్రికెటర్లకు కీపింగ్ లో ప్రత్యేక శిక్షణ**

**ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు**



**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధివిశాఖపట్నం, మే 14,**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా గతంలో ఎన్నడూ లేని విధంగా భారత మాజీ సెలక్షన్ కమిటీ చైర్మన్ ప్రముఖ వికెట్ కీపర్ కిరణ్ మోరే ఆధ్వర్యంలో ఆంధ్ర పరిధిలోని సీనియర్ యువ వికెట్ కీపర్ లకు ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని నిర్వహించడం జరుగుతున్నదని ఇందులో ఆంధ్ర రాష్ట్ర జట్టు కాడిన 13 మంది క్రికెటర్లను ఎంపిక చేయడం జరిగిందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలిపారువిజయనగరంలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసిఏ) నార్త్ జోన్ అకాడమీలో ఈ రోజు ఆంధ్ర వికెట్-కీపర్ల అందరికీ ప్రత్యేక శిక్షణ సెషన్ నిర్వహించారు. భారత మాజీ గొప్ప వికెట్-కీపర్ కిరణ్ మోర్ ఈ సెషన్‌కు మార్గదర్శకత్వం వహించారు. కిరణ్ మోర్ ఈ రోజు ఉదయం 9:00 గంటలకు గ్రౌండ్‌కు చేరుకుని, తన అంతర్జాతీయ కెరీర్‌లోని అనుభవాలను ఆంధ్ర ఆటగాళ్లతో పంచుకున్నారు. అత్యుత్తమమైన కోచింగ్ అందించారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి కొత్త కొత్త ఆలోచనలు తొ ఏసిఏ ముందు ఉంది. ఏసిఏ అధ్యక్షుడు కేసినేని చిన్ని, కార్యదర్శి సాన సతీష్ బాబు కిరణ్ మోర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్ర క్రికెట్‌ల అభివృద్ధికి అతని విలువైన సహకారానికి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. అతని అంకితభావాన్ని ప్రశంసించి, భవిష్యత్తుకు పునాది వేస్తున్నారు. యువ ప్రతిభలను పెంపొందించడం, ఆంధ్ర క్రికెట్ ప్రమాణాలను ఉన్నతం చేయడానికి అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోంది. అని సానా సతీష్ బాబు అన్నారు ఇందులో పాల్గున్న వికెట్ కీపర్స్ : - మిగతా2లో

# రాహుల్ గాంధీ ఆదాయం, విదేశీ పర్యటనల ఖర్చుల్లో వ్యత్యాసం ఉంది

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్‌కు ఏటా వచ్చే వార్షిక ఆదాయాలకు, ఆయన విదేశీ పర్యటనలకు చేస్తున్న ఖర్చులకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉందన్నారు. ఫారిన్ పర్యటనల్లో ఖర్చు చేస్తున్న నిధుల మూలాలను రాహుల్ వెల్లడించాలని సంబిత్ పాత్ర డిమాండ్ చేశారు. గురువారం దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ గత 22 ఏళ్లలో 54 విదేశీ ట్రిప్పులకు వెళ్లారని, వాటి మొత్తం ఖర్చు రూ.60 కోట్ల దాకా అయిందన్నారు. కానీ కాంగ్రెస్ అగ్రనేత గత పదేళ్లలో ఫైల్ చేసిన ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించిన వార్షిక ఆదాయాలన్నీ కలుపుకున్నా రూ.11 కోట్లకు మించి ఉండవని సంబిత్ పాత్ర తెలిపారు. ఈ ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ మండిపడ్డారు. మోదీ సర్కారు వైఫల్యాల నుంచి ప్రజల చూపును మళ్లించడానికి, కేంద్ర మంత్రి పదవి కోసమే సంబిత్ పాత్ర ఇలాంటి ఆరోపణలు చేశారని విమర్శించారు.

### రూ. 20.39 కోట్ల ఆస్తులకు, రూ. 60 కోట్ల ఖర్చులకు పొంతనేది?

"రాహుల్ గాంధీ ఎన్నికల అఫిడవిట్ల ప్రకారం, 2004లో ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ. 55.38 లక్షలు. 2024 నాటికి మొత్తం ఆస్తుల విలువ రూ. 20.39 కోట్లకు పెరిగింది. అంటే గత 22 ఏళ్లలో (2004 నుంచి 2026 వరకు) ఆస్తుల విలువ రూ. 55.38 లక్షల నుంచి రూ. 20.39 కోట్లకు చేరింది. సరిగ్గా ఇదే 22 ఏళ్ల వ్యవధిలో రాహుల్ గాంధీ 54 విదేశీ పర్యటనలకు దాదాపు రూ. 60 కోట్లను ఖర్చు చేశారు. రూ. 20.39 కోట్ల ఆస్తులకు, రూ. 60 కోట్ల విదేశీ పర్యటనల ఖర్చులకు లెక్క సరిపోవడం లేదు. ఈ విదేశీ పర్యటనలకు ఎవరు నిధులను సమకూర్చారో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ వెల్లడించాలి" అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర డిమాండ్ చేశారు.

### 'రహస్య పర్యటనలపై వివరణ ఇవ్వాలి'

"రాహుల్ గాంధీ తన అనేక విదేశీ పర్యటనల వివరాలను వెల్లడించలేదు. ఈ రహస్య పర్యటనలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ అగ్రనేతకు ఉంది. ఇది చట్టపరమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఎఫ్‌సీఆర్ఏ నిబంధనల ప్రకారం ఏ ఎంపీ, న్యాయమూర్తి లేదా ప్రభుత్వ అధికారి విదేశీ పర్యటనలకు ఏదైనా ఏజెన్సీ నిధులను సమకూరిస్తే ప్రభుత్వం, హోం వ్యవహారాల శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఒకవేళ వ్యక్తిగత ఖర్చుతో ఏదైనా విదేశీ



పర్యటనకు వెళితే, దాన్ని ఆదాయపు పన్ను రిటర్న్‌లో వెల్లడించాలి. మీరు విదేశాల్లో ఏదైనా బహుమతి అందుకున్నా లేదా మీపై వెల్లడి చేయని విధంగా డబ్బును ఖర్చు చేసినా, అది బ్లాక్ మనీ యాక్ట్ 2015 నిబంధనల పరిధిలోకి వస్తుంది. రాహుల్ తన విదేశీ పర్యటనల కోసం హోం శాఖ నుంచి ముందస్తు అనుమతిని పొందారా? ఆ పత్రాలు ఎక్కడ ఉన్నాయి? ఆయన ఆదాయపు పన్ను వివరాలను వెల్లడించారా?" అని సంబిత్ పాత్ర ప్రశ్నలు సంధించారు.

### 'మస్కట్ పర్యటన దృశ్యాలను అందించాలి'

"2025 సెప్టెంబరులో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఆర్పీఎఫ్ ఒక లేఖ రాసింది. 2024 డిసెంబరు నుంచి 2025 సెప్టెంబరు మధ్య కాలంలో రాహుల్ గాంధీ చేసిన ఆరు అప్రకటిత విదేశీ పర్యటనలపై సీఆర్పీఎఫ్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ పర్యటనలన్నీ ఎస్పీజీ రక్షణకు సంబంధించిన ఎల్లో బుక్ నిబంధనలను ఉల్లంఘించి జరిగాయి. అందువల్ల ఇది అత్యంత ఆందోళనకరమైన అంశమని లేఖలో సీఆర్పీఎఫ్ పేర్కొంది. 2026 మే 3న రాత్రి ఒమన్‌లోని మస్కట్‌లో రాహుల్ చేసిన వ్యక్తిగత పర్యటనకు సంబంధించిన దృశ్యాలను అందించాలని మేం కోరుతున్నాం. మస్కట్‌లో తనకు ఆతిథ్యం ఇచ్చిన వారి వివరాలను కానీ, పర్యటన ప్రణాళికను కానీ కాంగ్రెస్ అగ్రనేత వెల్లడించలేదు. ఇంతకీ ఆయనను అక్కడికి ఎవరు ఆహ్వానించారు? ఎఫ్‌సీఆర్ఏ సెక్షన్ 6 కింద ఎలాంటి అనుమతినీ తీసుకోకుండా చేసిన పర్యటన అది" అని సంబిత్ పాత్ర వెల్లడించారు.

### 'భారత ప్రభుత్వం రాహుల్‌ను వదిలిపెట్టదు'

"ఒమన్ టూర్ సమాచారం రుజువైతే, అది ఎల్లో బుక్ భద్రతా నిబంధనలను ఉల్లంఘించి జరిగిన ఏడో విదేశీ పర్యటన అవుతుంది. భవిష్యత్తులో దేశానికి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్న రాహుల్, రహస్య విదేశీ పర్యటనలు చేస్తుండటం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇంతకీ ఆయన ఏ ఉద్దేశంతో ఒమన్‌కు వెళ్లారు? అక్కడ ఎవరిని కలిశారు? అక్కడ దేశానికి వ్యతిరేకంగా ఏం మాట్లాడారు? ఎలాంటి కుట్ర పన్నారు? అనేది బయటపడాలి. భారత ప్రభుత్వం రాహుల్‌ను వదిలిపెట్టదు. ఇది నూతన భారతదేశం. ప్రతిచోటా కెమెరాలు అమర్చి ఉన్నాయి. ప్రతీదీ లెక్కలోకి తీసుకుంటున్నారు. మేం ఈరోజు కేవలం ఒక చిన్న లెడ్జర్‌ను మాత్రమే విడుదల చేశాం. లెక్కలేనన్ని పత్రాలు, వాస్తవాలు అందుబాటులో ఉన్నాయి. రాహుల్ గాంధీని వదిలిపెట్టరు" అని సంబిత్ పాత్ర పేర్కొన్నారు.

### ఆర్థిక పతనం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే : కాంగ్రెస్

మోదీ హయాంలో జరుగుతున్న దేశ ఆర్థిక పతనమనే అసలు సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే రాహుల్ విదేశీ పర్యటనల అంశాన్ని బీజేపీ లేవనెత్తిందని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ విమర్శించారు. కేంద్ర మంత్రి పదవి రేసులో ఉండాలనే తాపత్రయంతోనే బీజేపీ నేత సంబిత్ పాత్ర ఈ అంశాన్ని లేవనెత్తారని మండిపడ్డారు. ఇందుకోసం సంబిత్ పాత్ర కాస్త బెటర్ టాపిక్స్‌ను ఎంపిక చేసుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు.

### విశ్వగురువు వాదనలు బట్టబయలయ్యాయి!

"రాజీపడిన ప్రధానిగా మోదీ వ్యవహరిస్తున్నారు. ఈ విషయం దేశంతో పాటు విదేశాల్లోనూ బట్టబయలైంది. తాను విశ్వగురువు అని ప్రధాని మోదీ చేస్తున్న వాదనలు కూడా పంక్చర్ అయ్యాయి. ఆయన నిత్యం చైనాకు లొంగిపోతున్నారు. వీటన్నింటి నుంచి దేశ ప్రజల దృష్టిని మళ్లించడానికే బీజేపీ నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. కేంద్ర మంత్రి పదవి రేసులో ఉండేందుకే, రాహుల్ గాంధీ గత విదేశీ పర్యటనల అంశాన్ని సంబిత్ పాత్ర భుజాలకు ఎత్తుకున్నారు" అని జైరాం రమేశ్ ధ్వజమెత్తారు.

### బీజేపీ నాయకులందరి పర్యటనల వివరాలు వెల్లడిస్తారా?

"ఉద్యోగాలు, రైతులు, మణిపుర్, చైనాపై మన దేశ ప్రజలు సమాధానాలను కోరుకుంటున్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై రోజూ దుష్ప్రచారం చేయడం మానేసి, బీజేపీ ముందుగా నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, సరిహద్దు వైఫల్యాలు, బలహీనపడుతున్న ఆర్థిక వ్యవస్థపై ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ఒకవేళ ఆకస్మిక విదేశీ పర్యటనలు నేరమైతే, ప్రధాని మోదీ, బీజేపీ నాయకులందరి విదేశీ పర్యటనలు, ప్రతినిధి బృందాల పూర్తి వివరాలను బీజేపీ వెల్లడిస్తుందా" అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ నేత మాణిక్కం ఠాగూర్ ట్వీట్ చేశారు.

# 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)మూడో దశకు సంబంధించి ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన వెలువరించింది. ఆంధ్రప్రదేశ్?, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 30 నుంచి దశలవారీగా చేపట్టనున్నట్లు గురువారం తెలిపింది. దిల్లీ, ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్, తెలంగాణ, పంజాబ్, కర్ణాటక, మేఘాలయ, మహారాష్ట్ర, ఝార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, దాద్రానగర్ హవేలి, డామన్ డయ్యూలో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రియ జరగనుంది. అయితే, మంచు ప్రభావిత ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లో వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని పేర్కొంది.

### మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలన

ఎస్ఐఆర్ మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (దీూ)లు ఇంటింటికీ వెళ్లి దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. వీరికి రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల బూత్ లెవల్ ఏజెంట్లు (దీూా)లు సహకరించనున్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్‌కు తప్పనిసరిగా దీూాలను నియమించాలని ఎన్నికల సంఘం కోరింది.




మరోవైపు, మూడో దశ షెడ్యూల్‌ను రాష్ట్రాల వారీగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్ ప్రాంతాల్లో జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. అనంతరం జులై 21న ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 22న తుది జాబితా విడుదల చేయనున్నారు.

### తెలంగాణ విషయానికొస్తే!

ఇక, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25 నుంచి జులై 24 వరకు దీూాలు ఇంటింటికీ వెళ్లనున్నారు. జులై 31న ముసాయిదా జాబితా విడుదల చేసి, అక్టోబర్ 1న తుది జాబితా ప్రకటించనున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, దిల్లీ, ఝార్ఖండ్, మేఘాలయ రాష్ట్రాల్లో జూన్ 30 నుంచి జులై 29 వరకు పరిశీలన కొనసాగుతుంది. అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల కానుంది. అలాగే, నాగాలాండ్‌లో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 14 వరకు పరిశీలన ఉండగా, నవంబర్ 22న తుది జాబితా విడుదల చేస్తారు. త్రిపురలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 14 వరకు ఇంటింటి పరిశీలన జరగనుంది. డిసెంబర్ 23న తుది జాబితా విడుదల చేయనున్నారు. ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్ రాష్ట్రాల్లో జూన్ 28 వరకు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. జులై 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 4 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అనంతరం తుది జాబితా సెప్టెంబర్ 6న విడుదల కానుంది. అదేవిధంగా, దాద్రా నగర్ హవేలీ, దామన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాల్లో జూన్ 4 నుంచి జూలై 3 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటిక వెళ్లి పరిశీలించున్నారు. అనంతరం ఓటర్ల తుది జాబితాను సెప్టెంబర్ 11న ప్రకటించనున్నారు. ఉత్తరాఖండ్‌లో జూన్ 8 నుంచి జులై 7 వరకు దీూాల పరిశీలన జరిగి, సెప్టెంబర్ 15న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు.

### ఆ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ కంప్లీట్!

కాగా, బిహార్, బంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, ఉత్తర్?ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లలో ాx= ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఇప్పటివరకు జరిగిన తొలి రెండు దశల్లో 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 59 కోట్లకు పైగా ఓటర్ల వివరాలను సేకరించినట్లు ఈసీ పేర్కొంది. ఆ దశల్లో 6.3 లక్షల బీఎల్ఓలు, 9.2 లక్షల బీఎల్?ఏలు పాల్గొన్నట్లు వెల్లడించింది.

# సంక్షోభాల నివారణలో బ్రిక్స్ నిర్మాణాత్మక పాత్ర

దిల్లీలోని భారత్ మండపంలో గురువారం ప్రారంభమైన 2026 బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్వాగతోపన్యాసం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనిక ఘర్షణలు, ఆర్థిక అనిశ్చితులు, వాణిజ్య అవరోధాలు, సాంకేతికత సవాళ్లు, వాతావరణ మార్పులు ప్రపంచ స్వరూపాన్ని మార్చేస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ సంక్షోభాల నివారణలో బ్రిక్స్ కూటమి నిర్మాణాత్మకంగా, స్థిరత్వాన్ని అందించే పాత్రను పోషిస్తుందనే ఆశాభావాన్ని జైశంకర్ వ్యక్తం చేశారు. ప్రపంచ, ప్రాంతీయ పరిణామాలపై సమీక్షించుకోవడానికి, ఈ సంక్లిష్ట పరిస్థితుల్లోనూ పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకునే ఆచరణాత్మక మార్గాలను వెతుక్కోవడానికి ఈ సదస్సులో జరిగే చర్చలు అవకాశాన్ని కల్పిస్తాయన్నారు.

### కొత్త సవాళ్లతో అనేక దేశాల ఆందోళన

ప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సవాళ్లతో పాటు అంచనాలనూ సృష్టిస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంధన భద్రత, ఆహార భద్రత, ఎరువుల లభ్యత, ఆరోగ్య వ్యవస్థలు, ఆర్థిక సహాయం పొందడం వంటి విభాగాల్లో ఏర్పడిన కొత్త సవాళ్లతో అనేక దేశాలు ఆందోళనకు గురవుతున్నాయని ఆయన చెప్పారు. బ్రిక్స్ కూటమి దేశాల ఆర్థిక వృద్ధి కొనసాగాలంటే సప్లై చైన్లలో స్థిరత్వం, మార్కెట్ల వైవిధ్యీకరణ అనే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రపంచ రాజకీయ అస్థిరతలు, వాణిజ్య అంతరాయాలతో ఏర్పడుతున్న పర్యవసానాలను మరింత మెరుగ్గా ఎదుర్కొనేందుకు ఆచరణాత్మక మార్గాలను బ్రిక్స్ దేశాలు కనుగొనాలని భారత విదేశాంగ మంత్రి కోరారు.

### 'శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి'

"ఇప్పుడు సైనిక సంఘర్షణలకు పాల్పడుతున్న దేశాలు, శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో శాంతి, భద్రతల పరిరక్షణ జరగాలి. ఇక ఇదే సమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై బ్రిక్స్ దేశాలు అన్నింటికీ అమితమైన ఆసక్తి ఉంది. ఉగ్రవాదంపై బ్రిక్స్ కూటమి ఉమ్మడి పోరు జరపాలి. వాతావరణ మార్పులు యావత్ ప్రపంచ దేశాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాతావరణ మార్పులపై బ్రిక్స్ దేశాల చర్చలు సమానత్వం, విభిన్నమైన బాధ్యతలను కలిగిన ఉమ్మడి సూత్రాలను సమర్థించే దిశగా జరగాలి. ఈ విభాగంలో సుస్థిర అభివృద్ధి భావనను మనమంతా ముందుకు తీసుకెళ్లాలి" అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు.

### బ్రిక్స్ పురోగతికి సంస్థాగత సంస్కరణలు అత్యవసరం

"బ్రిక్స్ కూటమిని సంస్థాగతంగా అభివృద్ధి చేసే అంశంపై ఇప్పుడు చర్చలు ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఈ కూటమి పురోగతికి సంస్థాగతమైన సంస్కరణలు అత్యవసరం. అధ్యక్ష హోదాలో దీనిపై భాగస్వామ్య దేశాలతో భారత్ నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. కొత్త సభ్య దేశాల అభిప్రాయాలనూ సేకరిస్తోంది. ఈ కూటమిని మరింత సమ్మిళితంగా, సహకార భావనతో కూడినదిగా మార్చడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత బ్రిక్స్ యంత్రాంగాలను సమీక్షించి, అప్‌డేట్ చేస్తోంది. బ్రిక్స్ కూటమి సాఫీగా ముందుకు సాగాలంటే సభ్యదేశాలు వివిధ ముఖ్యమైన అంశాలపై ఏకాభిప్రాయాన్ని వచ్చి, వాటికి కట్టుబడి ఉండటం అత్యవసరం" అని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు.

## రాయలసీమ ఇకపై రక్షణ సీమ

-మొదటిపేజీ తరువాయి

అడ్వాన్స్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ డిఫెన్స్ ప్రాజెక్టును ఏరో నాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ--డీఆర్డీఏ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేయనున్నారు. పుట్టపర్తిలో జరగనున్న ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ నిర్వహించను న్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టును సుమారు రూ.15,803 కోట్ల భారీ వ్యయంతో, 650 ఎకరాల్లో ఈ రూపుదిద్దుకోనుంది. మొత్తంగా రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలో డిఫెన్స్, డ్రోన్ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుడులు వచ్చేందుకు ప్రభుత్వం గ్రౌండ్ ప్రిపేర్ చేస్తోంది. దీంట్లో భాగంగా డ్రోన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ప్రాజెక్టుతో పాటే డిఫెన్స్ రంగానికి చెందిన 4 ప్రాజెక్టులు, 8 డ్రోన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన జరగనుంది. ఈ 12 ప్రాజెక్టుల ద్వారా రూ. 4145 కోట్ల పెట్టుబడులు, 6071 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

## కిరణ్ మోర్ ఆధ్వర్యంలో వికెట్ కీపింగ్ లో ప్రత్యేక-శిక్షణ శిబిరం.

-మొదటిపేజీ తరువాయి

సీనియర్ వికెట్ కీపర్ లు రిక్కీ బాయ్ మచ్చా దత్త రెడ్డి వి ఎం ఎస్ గిరినాథ్ రేవంత్ రెడ్డి సాయి వి ప్రసాద్ పాండురంగ రాజుఅండర్ 19 లోహిత్ లక్ష్మీనారాయణ రాకేష్ వర్మ అండర్ 16 హేమంత్ కుమార్ వర్ధన్ ఋషి కుమార్ రెడ్డి మొత్తం ఆంధ్ర క్రికెట్ పరిధిలో 13 మంది వికెట్ కీపర్ లకు కిరణ్ మోరే నాయకత్వంలో వికెట్ కీపింగ్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది నాలుగు రోజులు పాటు ఈ శిక్షణా శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు

## ఆర్డీటీ సేవలు భేష్ జీవితకాలం అండగా ఉంటా

-మొదటిపేజీ తరువాయి

అంతకుముందు ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ సమాధిని సందర్శించి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఫాదర్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్, కుమారుడు మంచో ఫెర్రర్ లతో నారా లోకేష్ ప్రత్యేకంగా సమావేశమ య్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మంచో ఫెర్రర్ సేవలు అందించాలని అన్ని జిల్లాల్లో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని నారా లోకేష్ అన్నారుఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ తీసుకురావడంలో తమ పాత్ర ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో మాట్లాడి ఆర్డిటిని అనంతపురం జిల్లా నుంచి తరలిపోకుండా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకున్నదని నారా లోకేష్ గుర్తు చేశారు. ఆర్ డి టి వల్ల అనంతపురం జిల్లాలో అనేక సమస్యలు గృహ నిర్మాణాలు జరిగాయని అటువంటి సంస్థకు కష్టమొస్తే అండగా ఉంటామని తాను చెప్పిన మాట నిలబెట్టుకున్నానని ప్రతి ఒక్కరూ గమనించాలని నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు ఆర్ డి టి కి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని రాబోవు రోజుల్లో ఆర్డిటి సంస్థతో కలిసి మరిన్ని కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుందని విద్యా వైద్య రంగంలో ఆర్డిటికీ అన్ని విధాల సహకారం అందిస్తామని నారా లోకేష్ అన్నారు మంచో ఫెర్రర్ మాట్లాడుతూ ఆర్డిటి హాస్పిటల్ ను సందర్శించినందుకు మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలుపుతున్నానని రాబోవు రోజుల్లో ఆర్డిటికీ ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకారం అందించాలని జిల్లాలో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని ప్రజలకు నిరంతరం సేవ చేస్తూనే ఉంటామని తన తండ్రి ఆశయాలను కొనసాగించడంలో ఎప్పుడూ ముందుంటామని కష్టకాలంలో ఆర్డిటికీ అండగా ఉన్నందుకు జిల్లా ప్రజలందరికీ ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు నాయుడు కి మంత్రి నారా లోకేష్ కి అన్ని పక్షాల వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని మంచో ఫెర్రర్ అన్నారుఅనంతరం ఒక గంట పాటు నారా లోకేష్ ఆర్డిటి హాస్పిటల్ ను పరిశీలించారు అక్కడ డాక్టర్లతో మాట్లాడారు రోగులతో కూడా మాట్లాడి అభిప్రాయాలను తీసుకున్నారు ఆర్డిటి హాస్పిటల్ పరిశీలించిన అనంతరం ఆర్డిటి సమస్త ప్రతినిధులతో నారా లోకేష్ మాట్లాడారు ఆర్డిటి తరపున నారా లోకేష్ కి సన్మానించి మెమెంటోనీ అందజేశారు బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్ కి నారా లోకేష్ రావడంతో పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తరలివచ్చారు. నారా లోకేష్ వెంట మంత్రులు సవితమ్మ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, హిందూపూర్ ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఇతర జిల్లా ప్రతినిధులు ఉన్నారు. అనంతరం అనంతపురం నగరానికి బయలుదేరి వెళ్లిన నారా లోకేష్ అనంతపురంలో జరిగే తెలుగుదేశం పార్టీ అనంతపురం నియోజకవర్గ సమావేశంలో నారా లోకేష్ పాల్గొన్నారు అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని గ్రూపులకు అతీతంగా అందరూ పనిచేసే ప్రభుత్వ ప్రతిష్టను పార్టీ ప్రతిష్టను పెంచాలని నారా లోకేష్ కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల కేసులో తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

శబరిమల ఆలయంతో సహా వివిధ మతపరమైన ప్రదేశాల్లో మహిళల పట్ల వివక్ష, మతస్వేచ్ఛపై దాఖలైన పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు వాయిదావేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో 9 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును 16రోజులపాటు విచారణ జరిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాదులు సి.ఎస్. వైద్యనాథన్, అభిషేక్ సింఘ్వి, ముకుల్ రోహత్గీ, ఇందిరా జైసింగ్‌ల వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. విచారణకు ముందు శబరిమల ఆలయంలోకి రుతుక్రమం వయస్సున్న మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని సమర్థించాలని కేంద్రం లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినది అయినందున న్యాయసమీక్ష పరిధిలోకి రాదని పేర్కొంది. 2018 సెప్టెంబర్‌లో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 4:1 మెజారిటీతో శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. 2019 నవంబర్‌లో అప్పటి సీజేఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ వివాదంతోపాటు ఇతర మతాల్లోని మహిళలపై వివక్ష అంశాలను 9మంది సభ్యులతో కూడిన ధర్మాసనానికి బదిలీ చేసింది.

## నీట్ క్వశ్చన్ పేపర్‌కు రూ.5 లక్షలు విద్యార్థులతో నిందితుల డీల్!?

నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసును విచారిస్తున్న కొద్దీ సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. నీట్ పేపర్‌ను పొందేందుకు విద్యార్థుల నుంచి రెండు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు వసూలు చేశారని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) గుర్తించింది. అటు కీలక నిందితుడైన మహారాష్ట్రలోని నాసిక్ 'డాక్టర్' శుభం ఖైర్నార్‌ను సీబీఐ అరెస్ట్ చేయగా, అతడి గురించి కీలక విషయం బయటికొచ్చింది. స్థానికంగా డాక్టర్‌గా చలామణి అవుతోన్న శుభం, ఒక్క రోజు కూడా వైద్యకళాశాలకు వెళ్లకపోవడం గమనార్హం. ఈ దర్యాప్తులో భాగంగా కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల యజమానులు, సిబ్బందిని కూడా సీబీఐ ప్రశ్నించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, లీకైన పేపర్‌ను చూసేందుకు తాము రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు చెల్లించినట్లు పలువురు విద్యార్థులు దర్యాప్తు అధికారులకు తెలిపారు. అలాగే యశ్ యాదవ్ అనే నిందితుడి ద్వారా లీకైన ప్రశ్నపత్రం రాజస్థాన్‌కు చేరిందని తేల్చింది. యశ్ యాదవ్‌కు మరో నిందితుడైన వికాస్ బీవాల్‌తో పరిచయం ఉందని, వికాస్ తండ్రి దినేష్ బీవాల్ నీట్-యూజీ ప్రశ్నపత్రం హార్డ్ కాపీని స్కాన్ చేసి, దానిని పీడీఎఫ్ ఫైల్స్‌గా మార్చారని విచారణలో వెల్లడైంది. రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలోని కోచింగ్ సెంటర్లలో చదువుతున్న విద్యార్థులకు స్కాన్ చేసి, పంపిణీ చేయడానికి ముందు నిందితుడు ప్రశ్నపత్రంపై చేతితో రాశాడని వర్గాలు తెలిపాయి. యశ్ యాదవ్ స్వయంగా పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని, అతడు బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడికల్ సైన్సెస్ పట్టభద్రుడని వివరించాయి. ఈ పేపర్? లీక్ మొదటగా ఎక్కడ జరిగింది? ప్రశ్నపత్రం నిందితుడికి ఎలా చేరింది? ఆ తర్వాత పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అది ఎలా లభించింది? అనే విషయాలపై ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఇందుకు సంబంధించిన విద్యార్థులు, నిందితుల వాంగ్మూలాలను నమోదు చేస్తుండగా, లీక్ నెట్‌వర్క్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల మార్గాలపై కూడా

# పుట్టపర్తికి భారీ పరిశ్రమల వరం

- రక్షణ యుద్ధ విమానాల తయారీ యూనిట్, రిలయన్స్ సోలార్ ప్రాజెక్ట్‌తో వేలాది ఉద్యోగాలు

- పల్లె సింధూర రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి : మే14:** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టుకు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేస్తున్న సందర్భంగా గురువారం ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ రాయలసీమ కోఆర్డినేటర్ దామచర్ల సత్యనారాయణ ఉమ్మడి జిల్లాల టిడిపి అధ్యక్షులు ఎమ్మెస్ రాజు పూల నాగరాజు లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆమడగూరు మండలంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో రక్షణ రంగానికి చెందిన యుద్ధ విమానాల తయారీ యూనిట్ ఏర్పాటు కానుండటం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా సత్యసాయి జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో పాటు వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ఆమడగూరు మండలంలోనే రూ.51 వేల కోట్లతో రిలయన్స్ సంస్థ భారీ సోలార్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయడం ప్రాంత అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని చెప్పారు. ఈ రెండు ప్రాజెక్ట్‌ల ద్వారా దాదాపు 20 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయని వెల్లడించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పుట్టపర్తి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాయలసీమ కోఆర్డినేటర్ దామచర్ల సత్యనారాయణ, సత్యసాయి--అనంత జిల్లాల టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, పూల నాగరాజు లు అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ యువనేత రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ పర్యటనను సత్యసాయి జిల్లా లో అత్యంత విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రక్షణ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఎంతో గర్వపడుతున్నామని అందుకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ,యువనేత ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు రాకతో పుట్టపర్తి నియోజకవర్గం రూపురేఖలే మారిపోతాయని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. దీనివల్ల వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పుట్టపర్తి ప్రాంతం మరింత ఆర్థిక అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీరితోపాటు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ,కార్యదర్శి ఎల్ఐసి నరసింహులు , టిడిపి యువ నాయకులు గంగాధర్ నాయుడు , రామారావు లక్ష్మణ రావు,టిడిపి సీనియర్ నాయకులు రాయల్ మురళి , జె ఎల్ మురళి, సురేష్, గౌస్మొద్దీన్,తాజ్ , అంబులెన్స్ రమేష్, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, హరి ప్రసాద్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పుట్టపర్తిలో నారా లోకేష్ కి ఘనస్వాగతం..

- గురువారం మధ్యాహ్నం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్









**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 14** :ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు పుట్టపర్తి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించిందిరాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారు తో పాటు ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన వ్యవహారాల శాఖల మంత్రి పయ్యావుల కేశవ ,రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ,రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవిత,లి కూడా విచ్చేశారు.లినారా లోకేష్ మంత్రి కి హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, అనంతపురం ఎంపి అంబిక లక్ష్మీ నారాయణ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్,సింగనమల్ల ఎమ్మెల్యే బండారు శ్రావణి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పుట్టపర్తి తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

# ఆకాశరాజు నిర్మించిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవ మహోత్సాహం

- మే 28 నుండి జూన్ 5 వరకు నారాయణవనంలో బ్రహ్మోత్సవాలు

- మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం -- మే 27న అంకురార్పణం

- జూన్ 4న కల్యాణోత్సవం -- జూన్ 5న చక్రస్నానంతో ముగింపు






**అంకుశం న్యూస్ తిరుపతి మే 14:** శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి దివ్య క్షేత్రమైన నారాయణవనంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మే 28 నుండి జూన్ 5వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. మే 27న సాంప్రదాయబద్ధంగా అంకురార్పణ కార్యక్రమంతో ఉత్సవాలకు శ్రీకారం చుడనున్నారు.

**ఆకాశరాజు నిర్మించిన పుణ్యక్షేత్రం**

శ్రీ పద్మావతీ దేవి అవతరించిన పవిత్ర స్థలంగా నారాయణవనం ప్రసిద్ధి చెందింది. శ్రీ ఆకాశరాజు పుత్రకామేష్టి యాగ సమయంలో స్వర్ణహలంతో భూమిని దున్నుతుండగా పద్మంపై వెలసిన దివ్య శిశువును కనుగొని "పద్మావతి" అని నామకరణం చేశారు. అనంతరం శ్రీనివాసుడు వేటకు విచ్చేసిన సందర్భంలో పద్మావతీదేవిని దర్శించి, ఆకాశరాజు అనుమతితో సకల దేవతల సమక్షంలో వివాహం జరిగింది. ఆ దివ్య కల్యాణ ఘట్టానికి చిరస్మరణగా ఆకాశరాజు నారాయణవనంలో ఈ ఆలయాన్ని నిర్మించారు. స్వామివారి వక్షస్థలంలో శ్రీ మహాలక్ష్మీదేవి కొలువై ఉండగా, ఆలయ ప్రాంగణంలో శ్రీ పద్మావతి అమ్మవారు, శ్రీ గోదాదేవి అమ్మవార్ల సన్నిధులు భక్తులకు దర్శనమిస్తాయి. అలాగే శ్రీ కోదండరామస్వామి, శ్రీ రంగనాథస్వామి, శ్రీ రాజమన్నార్‌స్వామి ఉపాలయాలు ఈ క్షేత్ర మహిమను మరింత పెంచుతున్నాయి.

**మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయంలో మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పులు, పూజా సామగ్రి తదితరాలను పవిత్ర జలాలతో శుద్ధి చేస్తారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం, కుంకుమ తదితర సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన పవిత్ర ద్రావణాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేయనున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పిస్తారు.

**బ్రహ్మోత్సవాల వాహనసేవలు**

బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలపై స్వామి, అమ్మవారు విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు.మే 28 -- ధ్వజారోహణం, పెద్దశేష వాహనంమే 29 -- చిన్నశేష వాహనం, హంస వాహనం
మే 30 -- సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం
మే 31 -- కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం
జూన్ 1 -- మోహినీ అవతారం, గరుడ వాహనంజూన్ 2 -- హనుమంత వాహనం, గజ వాహనంజూన్ 3 -- సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం
జూన్ 4 -- రథోత్సవం, అశ్వవాహనం, కల్యాణోత్సవం
జూన్ 5 -- చక్రస్నానం, ధ్వజావరోహణం

జూన్ 4న స్వామివారి కల్యాణోత్సవం జూన్ 4వ తేదీ రాత్రి 8.30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. రూ.1000/- టికెట్‌తో గృహస్తులు పాల్గొనవచ్చు. పాల్గొనే దంపతులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక వడ, కుంకుమను ప్రసాదంగా అందజేయనున్నారు.

**ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు**

బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత, హరికథ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని టీటీడీ కోరింది.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 14:** ధర్మవరం శాంతి నగర్ కు చెందిన పూజారి జ్యోతి పూజారి లక్ష్మి నరసింహులు వరలక్ష్మి కుటుంబ సభ్యులు గురువారం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో నవనీత మేఘన భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనాధ ఆశ్రమం లో అన్నదానం చేయడం లో ఎంతో సంతృప్తి ఉందన్నారు.దాతలకు ఆశ్రమం ఫౌండర్ ఎల్. పి. చంద్ర ధన్యవాదములు తెలియజేసారు

## అనంతలోఘనంగా మంత్రి పయ్యావుల జన్మదిన వేడుకలు

- కార్యక్రమంలో పాల్గొన్న దగ్గుబాటి దామచర్ల సత్య, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, అధ్యక్షుడు పూల నాగరాజు





**అంకుశం న్యూస్ అనంతపురం మే 14:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఈ వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య గారు, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు మంత్రి పయ్యావులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఆర్థిక శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్న నాయకుడు పయ్యావుల కేశవ్ అన్నారు. మంచి వాక్ చాతుర్యంతో పాటు ప్రతి అంశంపై ఆయనకు పట్టు ఉందన్నారు. ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలించి.. రాష్ట్రంలో విశేషంగా సేవలందిస్తున్నారన్నారు. ఆయనకు దేవుడు మరింత శక్తి సామర్థ్యాలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరుకున్నారు.

## నాణ్యమైన విద్యను అందిస్తాయి: ఏపీసీ రాచూరి రమేష్

'బడి పిలుస్తోంది' ర్యాలీ




**అంకుశం న్యూస్ విజయవాడ మే 14:** ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యతో పాటు సంక్షేమ ప్రయోజనాలు, ఆర్థిక సహాయం, మెరుగైన మౌలిక సదుపాయాలను అందిస్తున్నాయని పేర్కొంటూ, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సమగ్ర శిక్షా ఎన్టీఆర్ జిల్లా సహాయ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాచూరి రమేష్ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'బడి పిలుస్తోంది'ని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. గొల్లపూడి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సూరయపాలెం, రాయనపాడు, పైడూరపాడు, జక్కంపూడి, అంబాపురం, పి. నైనావరం, పాతపాడు, కుందవారి కండ్రిక గ్రామాల గుండా సాగింది. నున్నలోని పీఎం శ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో కలిసి రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు మరియు విద్యా అవకాశాల గురించి అవగాహన కల్పించడానికి అధికారులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులతో సంభాషించారు. సభను ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు మరియు అనుభవజ్ఞులైన బోధనా సిబ్బందితో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ బిడ్డ కూడా విద్యకు దూరం కాకుండా చూసేందుకు, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం మరియు ఇతర విద్యా సహాయం అందిస్తున్నామని ఆయన చెప్పారు. విజయవాడ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి సాంబశివరావు, విజయవాడ రూరల్ మండల విద్యాధికారులు ఏ. వెంకటరత్నం, సూరిబాబు, జెడ్.పి. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరపనేని రవిప్రసాద్, వెస్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

-- ఏపీ క్యాబినెట్‌లో 40కి పైగా అజెండా అంశాలపై చర్చ





**(అంకుశం, అమరావతి, మే 14):** ఆంధ్రప్రదేశ్‌లో రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులకు సంబంధించి క్యాబినెట్ ఆమోదం తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ , భారీ సోలార్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్, బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. శుద్ధ ఇంధన రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా క్యాబినెట్ చర్యలు తీసుకుంది. ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ ప్రణాళికకు ఆమోదం తెలిపింది. డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడుల ఆమోదంపై చర్చించింది. కర్నూలు విమానాశ్రయం పీపీపీ మోడల్‌లో అభివృద్ధి ప్రతిపాదన చర్చకు వచ్చింది. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపై క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఎంఎస్ఎంఈలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక ఏర్పాటుపై చర్చించారు.

# బీసీలకుచట్ట సభ లలో 44%రిజర్వేషన్ పైన తెలుగు దేశం పార్టీ విధానం పై ప్రకటించాలి.

- జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో పర్యటిస్తున్న నారా లోకేష్ కి.
- డా. పోతుల నాగరాజు డిమాండ్




**అంకుశం న్యూస్ అనంతపురం మే 14:** బీసీలకు చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లపై తెలుగుదేశం పార్టీ తమ విధానాన్ని వెంటనే ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ బీసీలకు అండగా ఉంటుందో లేదో చెప్పాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు డిమాండ్ చేశారు. నారా లోకేష్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలుగుదేశం పార్టీ, గారికి మీరు భవిష్యత్తు రాజకీయాలకు, తెలుగు దేశం పార్టీ శ్రేణులకు ఒక వారధి గా పని చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో మీ పార్టీ పునాదులు బీసీ లపై ఆధార పడి ఉన్నాయి. ఇలాంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం లో మీ మాట కి విలువ ఉంది, మీ పార్టీ మద్దతు తో ప్రభుత్వం నడుస్తుంది. ఇప్పుడు దీజ ల రాజకీయ భవిష్యత్తు మీ చేతులలో ఉంది. మీరు మీ పార్టీ ఒక నిర్ణయం తీసుకొని చట్ట సభ లలో బీసీ లకు రిజర్వేషన్ కల్పించి సామజిక న్యాయం కోసం కట్టుబడి పని చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు పోతుల నాగరాజు డిమాండ్ చేస్తున్నారు.

తెలుగు దేశం పార్టీ సామాజిక న్యాయ పునాదుల మీద నిర్మితమై కోట్ల మంది జీవితాలలో వెలుగులు నిప్పి, భవిష్యత్తు తరాలకు ఒక మార్గం చూపుతో మీ నాయకత్వం లో ఒక బలమైన పార్టీ గా రూపాంతరము చెందుతున్న సందర్భంలో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారు సమాజ మార్పు కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు చేయడం జరిగింది. అని పోతుల నాగరాజు గుర్తు చేశారు వాటిలో ముఖ్యమైన అంశం బలహీన వర్గాలకు రిజర్వేషన్లను పెంచడానికి మురళీధర్ రావు కమీషన్ ను ఏర్పాటు చేసి ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 44%శాతం రిజర్వేషన్లు దీజ లకు విద్యా, ఉద్యోగాలలోను, స్థానిక సంస్థలలోను కల్పించాలనే ఆశయము మధ్యలోనే ఆగి పోయింది.

అలాగే జనాభాలో 56% ఉన్న దీజ లకు చట్టసభ లలో రిజర్వేషన్ కోసం ఇప్పటికే అసెంబ్లీ తీర్మానం కూడా చేసిన అంశాన్ని కూడా మీ ద్రుష్టికి తెస్తున్నాము.

బీసీ లకు చట్ట సభ లలో రిజర్వేషన్లు, మహిళ బిల్లు లో దీజ మహిళ లకు వాటా కల్పించాలనే తెలుగు దేశం పార్టీ నిర్ణయంను సాకరం చేసే సందర్బం ఇప్పుడు మీకు ఉంది. అందుకే మిమ్మల్ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (RPS ) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (REF ) ఆధ్వర్యంలో విన్నపం ఏమనగా జనాభా లో 56% శాతం దీజ లకు చట్ట సభ లలో 44% శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా మీ నాయకత్వంలో కేంద్రం లోని చీణూా భాగస్వామ్య పక్షాలను ఒప్పించి పార్లమెంట్ లో చట్టం చేసే విధంగా మీరు కృషి చేయాలని, అదే విధంగా దీజ లకు విద్యా, ఉద్యోగాలలో, స్థానిక సంస్థ లలో, ప్రయివేట్, కార్పొరేట్ రంగాలలో 44% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, మీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారి ఆశయంను రాష్ట్రములో మీరు మీ ప్రభుత్వం అమలు చేసి రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం బీసీ లకు మంచి భవిష్యత్తును ఇవ్వడం కోసం మీరు మీ పార్టీ కృషి చేయాలని,

ఈ అంశాల పైన ఏకగ్రీవా తీర్మానం రాష్ట్ర క్యాబినెట్ లోను, అసెంబ్లీ లోను చేయాలని విన్నపం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ను ఒప్పించి పార్లమెంట్ లో బిల్ ప్రవేశ పెట్టడానికి మీరు చొరవ చూపాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (RPS ) వ్యవస్థాపకులు, పోతుల నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా పయ్యావుల కేశవ్ పుట్టినరోజు వేడుకలు..

- విజయవాడలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్, సహచర మంత్రుల సమక్షంలో కేక్ కట్ చేసిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..





**అంకుశం న్యూస్ విజయవాడ మే 14** :పయ్యావుల కేశవ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి జన్మదిన వేడుకలు విజయవాడలో ఘనంగా నిర్వహించారు క్యాబినెట్ సహచరుల మధ్య పయ్యావుల కేశవ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారా లోకేష్, సహచర మంత్రులు.. కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పయ్యావుల కేశవ్..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ల ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విజయవాడలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రి పయ్యావుల కేశవ్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్, సహచర మంత్రుల సమక్షంలో మంత్రి పయ్యావుల కేశవ్ కేక్ కట్ చేయగా, సహచర మంత్రులు మంత్రి కేశవ్ కి ఆప్యాయంగా కేక్ తినిపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవిత, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన ల పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు శ్రీమతి. వంగలపూడి అనిత, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, సహచర మంత్రులు మంత్రి పయ్యావుల కేశవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు మంత్రి పయ్యావుల కేశవ్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## అనంత నగరంలో పారిశుద్ధ్యంను మెరుగుపరచాలి

- : 20 రోజుల్లో మార్పు రావాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అంకుశం న్యూస్ అనంతపురం, మే 14 :-** అనంతపురం జిల్లా అనంతపురం నియోజకవర్గ అనంతపురంనగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యంను మరింత మెరుగుపరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నగరంలో శానిటేషన్ నిర్వహణపై నగరపాలక సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్ల పరిధిలో శానిటేషన్ కు సంబంధించి డోర్ టు డోర్ మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. చెత్తను తీసుకుని వెళ్లే వాహనాలకు సంబంధించి రియల్ టైం మానిటరింగ్ కోసం కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుకు సంబంధించి 20 రోజుల్లో ఖచ్చితంగా మార్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయం వారిగా డస్ట్ బిన్ లను ఎప్పుడు తొలగిస్తారు, ఏ సమయంలో తొలగిస్తారు అనేది ప్రణాళిక ఉండాలన్నారు. చెత్త తరలింపులో ప్రణాళిక సరిగా ఉండాలని, పారిశుద్ధ్యం మెరుగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఇన్చార్జి ఎంహెచ్వో సునీత, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

- రక్షణ యుద్ధ విమానాల తయారీ కేంద్రం రాకపై పరిటాల సునీత హర్షంలి
- కుటుంబంలో శుభకార్యం వలన హాజరు కాలేకపోతున్నట్టు తెలిపిన సునీత



**అంకుశం న్యూస్ అనంతపురం మే 14:** దేశ రక్షణ రంగంలో అత్యంత కీలకంగా భావిస్తున్న... 5వ తరం యుద్ధ విమానం ('అడ్వాన్స్డ్ మీడియం కాంబాట్ ఎయిర్క్రాఫ్ట్') తయారీ పరిశ్రమ శ్రీసత్యసాయి జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇది జిల్లాకే తలమానికంగా మారనుందని ఆమె చెప్పారు. ఈ పరిశ్రమకు భూమి పూజ చేసేందుకు శుక్రవారం జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఆమె ముందస్తుగా స్వాగతం పలికారు. పుట్టపర్తిలో రూ.15వేల కోట్ల పెట్టుబడితో ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్ర రక్షణ రంగ సంస్థ డీఆర్డీవో ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం 600 ఎకరాల భూమి కేటాయించిందన్నారు. ఈప్రాజెక్టుకు అనుబంధంగా యూనిట్ల ఏర్పాటు ద్వారా పెట్టుబడులు రానున్నాయన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితోనే సాధ్యమవుతోందన్నారు. శుక్రవారం జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తన కుటుంబంలో (హైదరాబాద్) ఒక ముఖ్యమైన శుభకార్యం ఉండటం వలన ఈ కార్యక్రమానికి తాను హాజరుకాలేకపోతున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. అలాగే మంత్రి నారా లోకేష్ కార్యక్రమంలో కూడా పాల్గొనాల్సి ఉన్నా.. ఈ కార్యక్రమం వలన హాజరు కాలేక పోతున్నానని చెప్పారు...

# అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**అంకుశం న్యూస్ అనంతపురం, మే 14 :** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం లోని అనంతపురం రూరల్ మండలం లోని కందుకూరులినిర్మిత సమయంలోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని కందుకూరు గ్రామంలో ఉన్న అహుడాకు సంబంధించిన ఎంఐజి లేఅవుట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అహుడాకు సంబంధించిన ఎంఐజి లేఅవుట్ లో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని, కాంట్రాక్టర్లు నిర్ణీత సమయంలో పనులను పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడా ఈఈ దుష్యంత్, ఇంచార్జి తహసీల్దార్ అరుణ, ఆర్ఐ సందీప్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పీ. జె.సీ.పరీక్షా ఫలితాల్లో మడకశిర విద్యార్థి సాయి చరణ్ కి 1859వ ర్యాంక్



**అంకుశం న్యూస్ మడకశిర. మే.14:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఎ.పి.ఆర్.జె.సి పరీక్షా ఫలితాల్లో మడకశిర మండలం చందకచర్ల గ్రామానికి చెందిన శేషాద్రి కుమారుడు సాయి చరణ్ అను విద్యార్థి 1859ర్యాంకు సాధించారు, ఈ సందర్భంగా సాయి చరణ్ 8వ తరగతి నుంచి పదో తరగతి వరకు మడకశిర పట్టణం బుల్లసముద్రంలోని శ్రీ సూర్య విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యను పూర్తి చేసినట్లు తెలిపారు,ఏ.పీ.ఆర్జేసీ.పరీక్ష ఫలితాల్లో సాయి చరణ్ ప్రతిభ కనబరిచి టాపర్ గా ఉత్తీర్ణత సాధించడంతో స్కూల్ సిబ్బంది మరియు చందకచర్ల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ని కలిసిన నూతన జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి..



**అంకుశం న్యూస్ అనంతపురం మే 14:** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ని నూతన జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

## కిడ్నీ, లివర్, హార్ట్ బాధితులకు 895 కొత్త పెన్షన్లు

-- ప్రతి నెలా రు. 86 లక్షల అదనపు భారం
-- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



(అంకుశం, అమరావతి మే 14): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీం క్రింద తీవ్రమైన కిడ్నీ సమస్యలతో డయాలసిస్ చేయించుకుంటోన్న బాధితులు, కిడ్నీ, కాలేయ, గుండె మార్పిడి చేయించుకున్న వారికి రాష్ట్ర వ్యాప్తంగా 895 కొత్త పెన్షన్లు మంజూరైనట్టు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం పేర్కొన్నారు. పైన పేర్కొన్న వారితో పాటు ద్వైపాక్షిక బోదకాలు, కుష్టుతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతోన్న అర్హులైన పేదలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ 895 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారని మంత్రి తెలిపారు. ఈ పెన్షన్లతో నెలకు ప్రభుత్వంపై రు. 86,34,000 అదనపు భారం పడుతుందన్నారు. వీరికి ప్రతి నెలా 1వ తేదీనే స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సిబ్బంది వారి ఇళ్లకే వెళ్లి పెన్షన్ సొమ్ము అందజేస్తారని మంత్రి తెలిపారు.

## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రశీ శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు.



**అంకుశం న్యూస్ ధర్మవరం: మే 14:** పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి కార్యాలయంలో వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలను మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వయంగా కేతిరెడ్డి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి మాట్లాడుతూ నా ఎమ్మెల్యే హయాంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదిరించి నాకు తోడు,నీడగా, అండగా ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని నాయకులకు కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉంటూ ఎన్నో విజయాలను సాధించి పెట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా వైఎస్సార్సీపీ పార్టీకి కృషి చేయాలని వారు తెలిపారు. అనంతరం గుర్రం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శక్తివంచన లేకుండా వైఎస్సార్సీపి పార్టీకి అన్నివేళలా అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడతారని తెలిపారు. తదుపరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గుర్రపు శ్రీనివాసరెడ్డికి కేకు తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరకొండ రమేష్, చౌడప్ప, మాసపల్లి సాయికుమార్, కునుటూరు గోపాల్, పెద్దారెడ్డి శ్రీనివాసులు, గంగాధర్ నాయుడు, ఎస్పీ బాషా, భార్గవ్, అంజి, ప్రవీణ్, చిరువర్ధన్ రెడ్డి, నాగ దిలీప్ కుమార్, నామాల రామాంజనేయులు, నారాయణస్వామి, ముఖేష్ పాల్గొన్నారు.

## 15, 16 తేదీలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పర్యటన...



**అంకుశం న్యూస్ ధర్మవరం; మే 14:** ధర్మవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పుట్టపర్తి, ధర్మవరం, అనంతపురం పర్యటన కార్యక్రమం ఉన్నాయని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 15 (శుక్రవారం) ఉదయం 10:00 గంటలకు పుట్టపర్తి లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ఎయిర్క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ ల ఫ్లైట్ టెస్ట్ సెంటర్కు శంకుస్థాపన,మధ్యాహ్నం 3:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలకు అందుబాటు, సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయుట,సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం పట్టణం, సి ఎన్ బి ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న శివాలయం దగ్గరలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నూతనంగా నిర్మించిన గృహములను ప్రారంభించుట అనే కార్యక్రమాలు ఉంటుందన్నారు. తదుపరి మే 16 (శనివారం)ఉదయం 10:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు ఏపీ టీ ఐ డి సి ఓ అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశం,మధ్యాహ్నం 3:00 గంటలకు అనంతపురం, మన్నిల గ్రామం, శ్రీ కృష్ణ గార్డెన్స్ నందు ఏర్పాటుచేసిన బిజెపి ప్రశిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున మంత్రి పర్యటనలో ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.